తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్న బిజెపి

కనగల్, నవంబర్ 2 ప్రభాతవార్త

ఎన్నికల్లో గెలుపు, ఓటములు సర్వ సాధారణమని, మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి ఓడిపోతుందనే కారణంతో బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడిందని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి టిఆర్ఎస్‌కు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బిజెపి దాడులకు పాల్పడుతుందన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఉద్దేశ్యపూర్వకంగానే బిజెపి కార్యకర్తలను గొడవలకు ప్రేరేపిస్తున్నాడన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం ఖాయమైందన్నారు. దొంగే దొంగ అన్న చందంగా బిజెపి పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై కళాకారులచే అవగాహన

తిరుమలగిరి నవంబర్ 02 ప్రభాతవార్త

ప్రజలు వ్యాధిబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి, జిల్లా టీం లీడర్ పాలకర్తి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని తొండ గ్రామంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ ఆదేశాలప్రకారం జిల్లా సంచార పౌర సంబంధాల అధికారి పరిరక్షణలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో సంక్షేమ పథకాలు అందుకోవాలని, దళితబంధు పథకంతో ప్రతి పేద కుటుంబం ధనవంతులను చేసి ఆర్థికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు బలి చేసుకోవద్దని, ప్రమాదాలు పొంచి ఉన్నందున ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చూసి చేయాలన్నారు.

సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

భువనగిరి, నవంబర్ 02 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మాజి మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై దాడికిని నిరసనగా ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్‌గుప్త, నీలం రమేష్, ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బల్‌రాం, ఉదయగిరి విజయ్, జనగాం నరసింహ చారి, పంచద్దుల బలరాం, బద్దం బాగ్‌రెడ్డి, ఉడుత బాస్కర్, చిట్టిపోలు శ్రీధర్, సంతోష్, వీరన్న, కొండల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులు పెడితే సహించేదిలేదు

భువనగిరి, నవంబర్ 02 ప్రభాతవార్త :

వృత్తి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పై తప్పుడు కేసులు నమోదు చేయడం సరైన చర్య కాదని, అలా చేస్తే సహించేది లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పేరబోయిన నర్సింహులు, ముత్యాల జలంధర్‌లు అన్నారు. బుధవారం స్థాని డిసిపి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కవరేజికి వెళ్లిన చౌటుప్పల్ రూరల్ విలేకరి పిశాటి నాగరాజు రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు చేటు అన్నారు. 30వ తేదిన మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ మండలం ఆరేగూడెంలో ఎన్నికల ప్రచారం జరుగుతుండగా కవరేజికి వెళ్లిన విలేకరిపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. కవరేజికి వచ్చిన జర్నలిస్టుపై కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే పెట్టిన కేసులు ఎత్తివేయాలని లేనిపక్షంలో యునియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యునియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్, జిల్లా కమిటి సభ్యులు ఎలుగల కుమారస్వామి, సినియర్ జర్నలిస్టు ఎల్లంల వెంకటేష్, నాయకులు పల్లెర్ల కుమార్, దేశి రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫిపై స్పష్టతను ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

గుండాల, నవంబర్ 02 ప్రభాతవార్త :

రుణమాఫి నిధుల సర్దుబాటులో ప్రభుత్వం స్పష్టతనివ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు 4 ఏళ్లు గడిచిపోతున్నా రుణమాఫి నిధులను రైతుల ఖాతాల్లో జమచేయకపోతుండడంతో బ్యాంకుల నుండి రైతులకు తీవ్ర వేధింపులు ఎదురవుతున్నాయన్నారు. ఏక కాలంలో రుణమాఫి నిదులను మాఫి చేసి బ్యాంకు అదికారుల నుండి వేధింపులు నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫి నిదుల జాప్యంలో ఎటువంటి జాప్యం చేసినా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు.

సిసి రోడ్ల బిల్లులు ఇప్పించాలని వినతి

అడ్డగూడూర్, నవంబర్ 02 ప్రభాతవార్త :

మండలంలోని జానకిపురం గ్రామంలో మాజి సర్పంచ్ పొదిల బాగ్యమ్మ సర్పంచ్‌గా ఉన్న హయంలో ఎన్ఆర్‌జేఎస్ పథకం కింద గ్రామాల్లో రెండు చోట్ల సిసి రోడ్డు పనులు చేయించారు. అప్పట్లో బిల్లులు కాకపోగా ఇటీవల 2020 మే నెలలో అట్టి బిల్లులు ఎస్‌టిఓలో జమకావడంతో అట్టి డబ్బులను ప్రస్తుత సర్పంచ్ కొప్పుల మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇస్మైల్ డబ్బులు డ్రా చేశారు. అప్పట్లో తాము ఊరి అభివృద్ధి కోసం స్వంత డబ్బులతో పనులు చేపట్టి ఇన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తుంటే ఈ సర్పంచ్ డ్రా చేసి అడిగితే ఇవ్వనని వేదిస్తున్నాడిన ఇట్టి విషయంపై ఎంపిడిఓ చంద్రమౌళికి బుధవారం ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా తమ సొమ్మును కాజేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

దాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి

అడ్డగూడూర్, నవంబర్ 02 ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారే తప్ప దాన్యాన్ని కొనుగోలు చేయడంలేదు. బుధవారం మండలంలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో సందర్శించారు. రైతులు ఎక్కడ అకాల వర్షాలు వస్తాయో అని బిక్కుబిక్కుమంటూ వండ్ల రాసుల కావలికాస్తున్నారు. దాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించి దళారుల సమాఖ్య లేకుండా తరుగును ఎక్కువ మోతాదులో తియ్యకుండా రైతులను ఆదుకోవాలని విద్యార్థి జనసమితి రాష్ట్ర అధ్యక్షులు బాలెంల బాబు మహజన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి పరుషురాం ముదిరాజ్, విద్యార్థి జనసమితి రాష్ట్ర నాయకులు బాలెంల జీవన్, దప్పు గోపి, దప్పు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రలో పాల్గొన్న గుగ్గిళ్ల భరత్

అడ్డగూడూర్, నవంబర్ 02 ప్రభాతవార్త :

భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణలో మొదలైన యాత్రలో అందరూ బాగస్వాములు కావాలనే పిలుపుమేరకు అడ్డగూడూర్ మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల భరత్ బుధవారం హైదరాబాద్‌లో అద్దంకి దయాకర్ సమక్ష్యంలో జోడో యాత్రలో పాల్గొన్నారు. దేశ సమైక్యత కోసం కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మోత్కూర్, నవంబర్ 02 ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కాన్వాయిపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు బుధవారం కేసిఆర్ దిష్టిబొమ్మను పట్టణ బిజెపి ఆధ్వర్యంలో దహనం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బారీ మెజారిటీతో గెలవడం ఖాయమని దాన్ని జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకత్వం బిజెపి నాయకులపై దాడికి పూనుకుంటున్నారని తెలంగాణ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు బయ్యని రాజు, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, సజ్జనం మనోహర్, టంగుటూరి వెంకన్న, చొల్లేటి నరేష్, తిరుమలేశ్, మామిడాల యాకేష్, నిలిగొండ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరిన పద్మ

భువనగిరి, నవంబర్ 02 ప్రభాతవార్త :

భువనగిరి మున్సిపాలిటి రాయగిరికి చెందిన కరుణం పద్మ వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు మహమ్మద్ అతహర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌టిపిలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పద్మకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు అతహర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీ నిర్ణయాలకు కట్టుబడి క్రమశిక్షణతో పనిచేస్తానని తెలిపారు.

ఉప ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : సిపి

భువనగిరి, నవంబర్ 02 ప్రభాతవార్త :

నవంబర్ 3వ తేదిన జరగనున్న మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల నిర్వహణ కోసం మోహరించిన పోలీసు సిబ్బందికి సిపి మహేశ్ భగవత్ బుధవారం వివరణా సమావేశం నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వవద్దని అధికారులను ఆదేశించారు. మీడియాతో సిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలకు ఫూల్ ప్రూఫ్ బందోబస్తు ఏర్పాటు చేశామని, రాచకొండ పోలీస్ కమీషనరేట్ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎన్నికల అధికారులకు సహాయ, సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలోని చౌటుప్పల్, నారాయణపుర్ మండలాల రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్నాయని సిపి తెలిపారు. 82 పోలీస్ స్థానాలు మరియు మొత్తం 298 పోలింగ్ స్టేషన్‌లలో 122 చౌటుప్పల్ మరియు నారాయణపూర్ మండలాల పరిధిలోకి వస్తాయని తెలిపారు. కీలక పోలింగ్ కేంద్రాల్లో భద్రతను ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల్లో 6 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. రాచకొండ పోలీసు బృందాలతో పాటు కేంద్ర సాయుధ బలగాలు, సిఆర్‌పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఆర్ఎఎఫ్‌ల బృందాలను మోహరిస్తున్నామని, రూట్‌లో మొబైల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు, స్పెషల్ స్ట్రేకింగ్ ఫోర్స్‌లు, ప్రత్యేక నిఘా బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను మోహరిస్తున్నామని సిపి గుర్తు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును పర్యవేక్షించేందుకు రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, 16 పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్‌గా గుర్తించిన 35 పోలింగ్ కేంద్రాల్లో భద్రతను పటిష్టం చేయాలని సిబ్బందికి సూచించారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పోలీసు బృందాలు 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నాయని, వాహన తనిఖీల్లో ఇప్పటి వరకు సుమారు రూ.4 కోట్లు నగదు, 1000 లీటర్ల ద్యం, 3.5 కిలోల బంగారం, 11.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని సిపి తెలిపారు. నవంబర్ 1వ తేది సాయంత్రం 6 గంటల నుండి 3వ తేది సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి ఉంటాయని, పోలింగ్ రోజున అక్రమంగా మద్యం విక్రయాలు, సరఫరా చేసే వ్యక్తులపై జరిమానాలు తప్పవని సిపి తెలిపారు. చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల పరిధిలోని ముందు, ఏ సమయంలోనేనా పరిస్థితిని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ప్రత్యేక ఐటి బృందాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల ఆవరణలో మొబైల్ ఫోన్‌లు నిషిద్ధమని, సెల్ఫీలు దిగడంతోపాటు, సోషల్‌మీడియా వేదికగా ఎవరికీ ఓటు వేశారో తెలియజేస్తే జరిమానాలు తప్పవని సిపి హెచ్చరించారు. పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు రావాలని, ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పౌరులు, రాజకీయ పార్టీలు సహకరించాలని సిపి సూచించారు. రాచకొండ అదనపు సిపి జి.సుధీర్‌బాబు, డిసిపి నారాయణరెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టి శ్రీబాల, ఏడిఎల్ డిసిపి బాస్కర్, ఏసిపి ఉదయ్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రమాధవశాత్తు మహిళ మృతి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 02 ప్రభాతవార్త :

పురపాలక పరిధిలోని ముక్తాపూర్ గ్రామ పిఏసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాధవశాత్తు మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం ముక్తాపూర్‌కు చెందిన మరాఠి అండాలు(55) బుధవారం దాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం పట్టడానికి కూలీగా వెళ్లింది. దాన్యం శుద్ధి చేయడానికి యంత్రం వద్ద దాన్యాన్ని తూర్పార పడుతుండగా ప్రమాధవశాత్తు చీరకొంగు యంత్రంలో పడి కుడికాలు, ఇతర శరీర భాగాలకు గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని సానిసంజీవని హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు మృతిచెందినట్లుగా నిర్ధారించారు. మృతురాలికి భర్త, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

డివైడర్ నిర్మాణ పనుల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 02 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలో మార్కండేశ్వరస్వామి దేవాలయం నుండి గాంధి విగ్రహం వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ డివైడర్ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. భువనగిరి చౌరస్తా వద్ద ఇబ్బందులు కలుగకుండా 25 మీటర్ల రోడ్డును వదిలివేయాలన్నారు. గాంధి విగ్రహాన్ని కొంచం ముందుకు జరిపి కూడలి ఏర్పాటు చేసి వాటర్ ఫౌల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తే ప్రతీ రైతుకు లాభాలే : కలెక్టర్

బొమ్మలరామారం, నవంబర్ 02 ప్రభాతవార్త :

ఆదునిక పద్ధతిలో రైతులు తోటలు సాగు చేస్తే అధిక రాబడులు వస్తాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం మండలంలోని సోలిపేట, మేడిపల్లి గ్రామంలో జర్బరా పూలతోట సాగు చేస్తున రైతు వినయ్ భూషన్ మేడిపల్లిలో చామంతి సాగు చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి హరిత గృహాలను ఆమె సందర్శించి వారు చేస్తున్న సాగును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటి ఖర్చులు, మార్కెటింగ్ అడిగి తెలుసుకున్నారు. ఆదునిక పద్ధతిలో సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయని కోవిడ్ లాంటి విపత్తులు వచ్చినా సాగు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాయన మరియు పట్టుపరిశ్రమల శాఖ అధికారి జి.అన్నపుర్ణ, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

మోత్కూర్ మున్సిపల్ సమస్యలు పరిష్కరించండి

మోత్కూర్, నవంబర్ 02 ప్రభాతవార్త :

మోత్కూర్ మున్సిపాలిటి ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తయినా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు మాట్లాడుతూ 8వ వార్డు, 11,10 వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజిలు, పారిశుద్య కార్యక్రమాలు సరిగ్గా నిర్వహించక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆరోపించారు. అన్నెపువాడ, సుందరయ్య కాలనీ, ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, కొండగడప, బుగులాపురం, జామచట్ల బావి, కొండాపురం గ్రామాల్లో వైకుంఠదామాలు నిర్మించి తక్షణమే ఏర్పాట్లు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు గుండెగోని రాంచంద్రు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, ఉయ్యాల అంజయ్య, పురుగుల యాదగిరి, అవిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తిరుమలగిరి నవంబర్ 02 ప్రభాతవార్త

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ఎస్ఐ శివకుమార్ చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లో మీ బ్యాంక్ ఖాతా మూతపడింది. దానికి సంబంధించిన వివరాలు తెలపాలని ఎవరు ఫోన్ చేసినా నమ్మవద్దన్నారు. బ్యాంక్ అధికారులం మాట్లాడుతున్నామని ఎవరు చెప్పినా నమ్మకు ండా వచ్చిన ఫోన్ కాల్ నెంబర్లు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పిల్లి శేఖర్, సైదులు, లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సహానా శిక్షణకు ఎంపిక

తిరుమలగిరి నవంబర్ 02 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ అనంతారం మోడల్ స్కూల్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిలువేరు స్వామి జాతీయ సహానా శిక్షణకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 15 వరకు హిమాచల్‌ప్రదేశ్ మనాలిలో జాతీయ సహానా శిక్ష ణ జరుగుతుందని, క్యాంప్‌కు క్యాంటిజెన్స్ లీడర్‌గా ఎంపికయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు ఎంపిక కావడం, తిరుమలగిరి అనంతారం మోడల్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుడు స్వామి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమన్నారు.

నేడు మార్కెట్‌కు సెలవు

తిరుమలగిరి నవంబర్ 02 ప్రభాతవార్త వాతావరణం మార్పుతో భారీ తుఫాన్ హెచ్చరిక ఉన్నందున తిరుమలగిరి మార్కెట్‌కు గురువారం సెలవు ప్రకటించామని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారుల కోరికమేరకు గురువారం మార్కెట్‌కు సెలవు ఇచ్చామని, శుక్రవారం మార్కెట్ తీస్తామని రైతులు ధాన్యం తీసుకు రావాలని కోరారు. నేడు రైతులు ధాన్యం తీసుకు వచ్చిన ఎడల కమీషన్‌దారుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆ యన చెప్పారు. మార్కెట్ గేట్ ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు తీస్తామని, రైతులు గమనించాలని తెలిపారు.

దళిత బంధు యూనిట్ల పరిశీలన

తిరుమలగిరి నవంబర్ 02 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని జలాల్‌పుర ం గ్రామంలో దళిత బంధు యూనిట్లను ఎంపిడివో ఉమేష్‌చారి పరిశీలిం చారు. బుధవారం దళిత బంధు మొదటి విడత మంజూరైన యూనిట్లను పరిశీలించి లబ్దిదారులకు ఆదాయ మార్గాలు వచ్చే విధంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కొల్లు వెంకన్న, పంచాయితీ కార్ యదర్శి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేయాలి

-వైస్ ఎంపిపి పాదూరి గొవర్ధన

మాడ్గులపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో ఐకేపి ఆధ్వర్ య్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు నిర్వహించాలని వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని పాములపాడులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరుకి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కాంటాలు వేయకుండా చోద్యం చేస్తున్నారన్నారు. వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రోండి శ్రీనివాస్, మండల నాయకులు ఐతగోని విష్ణు, తంగెళ్ల నాగమ్మ, గ్రామశాఖ కార ్యదర్శి సబ్బు రవీందర్‌రెడ్డి, పిండి వెంకట్‌రెడ్డి, బిక్షం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధన ఉద్యమ నాయకులు, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లుముదిరాజ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లోని మహాత్మాజ్యోతిరావుపూలే తెలంగాణ గురుకుల బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని వెంటనే జిఓ విడుదల చేయాలని, జిల్లా అయితే కలిగే లాభాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, శ్రీజ, లికిత, అశ్విని, అకిల, జాన్సీ, భానుశ్రీ, యామిని, పూజశ్రీ, స్వాతి, పూజిత, కిర్తి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: మిర్యాలగూడను జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా జిల్లా సమితి నాయకులు జాల వెంకటేశ్వర్లు, చేగొండి మురళీలు మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పడితే మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలతో పాటు అయా నియోజకవర్గాల పరిధిలోని అయకట్టు ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, విద్యార్థులు గ్రామసాధ్యయి ఉద్యమ అవశ్యకతపై ప్రచారం కలిపించాలన్నారు. ఈ కార్యక్

ఆగ్రో సేవా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందాలి

కేతేపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లాలో ఆగ్రో రైతు సూవా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రాములు కేంద్రాల నిర్వాహకులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆగ్రో రైతు సేవా కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఏవో రామారావునాయక్, రీజనల్ మేనేజర్ రామకృష్ణారావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ఉన్నటువంటి 32 ఆగ్రో రైతు సేవా కేంద్రాల వచ్చే రబీలో ఎరువుల సరఫరా, విత్తనాలు, తెలంగాణ సిరి ఎరువు అలాగే సస్యరక్షణ మందులు రైతులకు అందాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలో సమీకృత వ్యవసాయ ఉపకరణ కేంద్రాలు నిర్మించుటకు భూ ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. వచ్చే యాసంగి నుండి ఆగ్రో పేరుతో నాణ్యమైన పురుగు మందులు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో రైతు కేంద్రాల నిర్వాహకులు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు..

ఎంపికైన క్రీడాకారులకు పలువురు అభినందనలు

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 2 ప్రభాతవార్త

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారులను నల్లగొండ జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరావతి సైదులు బుధవారం అభినందించారు. గత నెల 18న మెదక్ జిల్లా మనోహరబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీలో దామరచర్ల మండలం కొత్తపేటతండాకు చెందిన కే.లావణ్య, అర్.అర్చన, నాగార్జునసాగర్‌కు చెందిన అర్.హాసిని, జి.అమూల్య, నేరేడుచర్లకు చెందిన బి.వైష్ణవి, హుజూర్‌నగర్‌కు చెందిన సుమశ్రీ, బొందుగులకు చెందిన అజయ్‌కుమార్‌లు ఉత్తమ ప్రతిభచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారంతా ఈనెల 4 నుండి 8వరకు పంజాబ్ రాష్ట్రంలోని లూదియానాలో జరిగే 29వ సబ్ జూనియర్ నేషనల్ బేస్‌బాల్ చాంపియన్షిప్ పోటీలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. క్రీడాకారులను బేస్‌బాల్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి చిర మల్లేష్‌యాదవ్, జైత్యాతండా సర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్, స్వామి, కుమార్, మహేష్, పవన్, పిడి వరమ్మ, శోభ తదితరులు అభినందించారు.

ఓటమిభయంతోనే టిఆర్ఎస్ దాడులు

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 2 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికలో ఓటమిభయంతోనే టిఆర్ఎస్ దాడులను ప్రోత్సహిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం అయన స్థానికంగా మాట్లాడుతూ పలివెల ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్ కానాయిపై దాడిని తీవ్రంగా ఖండించారు. ఎంఎల్‌సి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో తెరాస గుండాలు ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచారంలో పాల్గొన్న ఈటల ర్యాలీలో కర్రలు, రాళ్లతో దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రమేష్, రామచంద్రారెడ్డి , వెంకట్‌రెడ్డి, బంటు గిరి, యాదగిరి, అంతయ్య, మహిమూద్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు అహ్వానం

మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవత్సరం ఓపెన్ డిగ్రీ ప్రవేశం పొందే అభ్యర్థులు ఈనెల 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సెంటర్ కో-అర్డినేటర్ ఎన్.కోటయ్య బుధవారం తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 5వరకు దరఖాస్తు తేదీ పొడిగించినట్లు తెలిపారు. 100 అపరాధ రుసంతో 10 వరకు, రూ.200ల అపరాధ రుసుంతో 15వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా ఈనెల 6 నుండి తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7382929640 సెల్‌కు సంప్రదించాలని కోరారు.

ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

పల్లా దేవేందర్ రెడ్డి

దేవరకొండ నవంబర్ 2 ప్రభాతవార్త

నవంబర్ 13వ తేదీన కొండ మల్లేపల్లిలో జరిగే ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 10 వ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు, బుధవారం దేవరకొండ పట్టణంలో జరిగిన హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, కేంద్రంలోని బిజెపి ప్రబుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మారుస్తూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా ఉద్యమించాలని ఆయన కోరారు, హమాలి కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించడంలో పాలకులు విఫలమైనారని ఆరోపించారు, హమాలీ కార్మికులకు ప్రబుత్వం బీమా సౌకర్యం కల్పించి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, కొండ మల్లెపల్లి లో జరిగే జిల్లా మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఈ సమావేశానికి హమాలి యూనియన్ అధ్యక్షుడు నీలా వెంకటయ్య అధ్యక్షత వహించారు, ఏఐటీయూసీ నాయకులు జూలూరు వెంకట్ రాములు, అలమోని మల్లయ్య, హమాలి యూనియన్ నాయకులు గోదాస్ కృష్ణయ్య, దొమల వెంకటయ్య, శ్రీను, మండే వెంకటయ్య, కడారి శ్రీను, రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు,

భారత్ జోడో యాత్రకు తరలిన నాయకులు

కోదాడ టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర హైద్రాబాద్‌లో జరుగుతున్న సందర్భంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. ముందుగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాహుల్‌గాంధీ స్ఫూర్తితో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి విశేషమైన ఆదరణ ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల కాంగ్రెస్ నాయకులు దారావత్ కృష్ణనాయక్, రాము నాయక్, సర్పంచ్ నందూలాల్ నాయక్, మద్ది వెంకటరెడ్డి, కనికిరెడ్డి, ఉపేందర్, జలంధర్, భగత్, పాషా, రామకోటయ్య, బాబునాయక్, నజీర్, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 400 మంది 30 వాహనాల్లో తరలివెళ్లారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోదాడ రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని కోదాడ పట్టణ ఎస్ఐ నాగభూషణం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై జరిగిన అవగాహన సదస్సులోలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌ను పరిమితంగా ఉపయోగించాలని, మనకు తెలియకుండానే మన బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు సైబర్ నేరగాళ్లు డ్రా చేస్తున్నారని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలను నియంత్రించడంలో పోలీస్ వారికి ప్రజలు సహకరించాలని కోరారు. సైబర్ క్రైమ్‌కు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ అనే నెంబర్‌కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు, ర్యాగింగ్‌లకు పాల్పడకుండా జాగ్రత్తలు వహిస్తూ క్రమశిక్షణతో సమాజంలో మెలగాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చారి, హెడ్‌కానిస్టేబుల్ హుస్సేన్‌గౌడ్, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, ఇంచార్జి శివ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 02 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై క్షేతప్రదర్శన

త్రిపురారం, నవంబర్ 2 ప్రభాతవార్త

త్రిపురారం మండలం మర్రిగూడెం గ్రామంలో సేంద్రియ సాగుపై బిఎస్‌సి అగ్రికల్చరల్ విద్యార్థులకు క్షేత్రసందర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక కెవికె శాస్త్రవేత్తలు పల్లవి, రాములమ్మలు మండలంలోని మర్రిగూడెంకు చెందిన బొలిశెట్టి అంజనేయులు సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, అనుభవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు తెలిపారు.

నీట్ ఫలితాల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ.. పలువురు అభినందనలు

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 2 ప్రభాతవార్త

నీట్ విడుదల చేసిన ఫలితాల్లో మిర్యాలగూడకు చెందిన గిరిజన విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబిబిఎస్ సీటు సాధించి ప్రతిభ చాటాడు. వివరాలు పరిశీలిస్తే..పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మాలోతు సాయిచరణ్ ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో జాతీయస్థాయిలో ఎస్‌టి కేటగిరిలో 369వ ర్యాంక్, తెలంగాణ రాష్ట్రంలో 13వ ర్యాంక్ సాధించారు. సాయిచరణ్ 1 నుండి 5వ వరకు మౌంట్‌కార్మెల్ పాఠశాల, 6,7 అభ్యాస్‌టెక్నో, 8 నుండి 10వరకు శ్రీచైతన్య హైస్కూల్, హైద్రాబాద్‌లో ఇంటర్మీడియట్ శ్రీచైతన్య జూనియర్ కళాశాల నాగోల్‌లో పూర్తి చేశారు. ఉత్తమ ర్యాంక్ సాధించిన సాయిచరణ్‌ను పలువురు గిరిజన సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. సాయిచర్ తల్లిదండ్రులు సైదానాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా కాగా తల్లి సరోజ గృహిణి.

టిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన కూసుకుంట్ల

మునుగోడు, నవంబర్ 2 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రోడ్‌షో కార్యక్రమానికి వెళ్తున్న కిష్టాపురం, ఇప్పర్తి గ్రామస్తులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడుకు వెళ్తున్న క్రమంలో బిజెపి కార్యకర్తలు గొడవలకు కారణమై టిఆర్ఎస్ శ్రేణులపైన రాళ్ల దాడి చేసి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌తో సహా పలువురికి గాయాలయ్యాయి. జరిగిన ఈ సంఘటనపై స్పందించిన ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పలివెల గ్రామ కార్యకర్తల నివాసానికి వెళ్లి పరామర్శించారు. తలకు గాయం అయిన గ్రామ తెరాస కార్యకర్త ఇంటికి వెళ్లి కలిసి మాట్లాడారు. అతని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని కార్యకర్తకు ధైర్యం చెప్పారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కావాలని గొడవలకు కారణం అవుతున్న బిజెపికి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, తగిన శిక్ష పడేలా చూస్తామన్నారు. కావాలని గొడవలకు కారణం అవుతున్న బిజెపికి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఓటమి భయంతో బిజెపి కావాలని గొడవలు సృష్టించి గుండాయిజం చేస్తుందని మండిపడ్డారు. టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవద్దని సంయమనంతో ఉండాలని సూచించారు.

భారత్ జోడో యాత్రకు తరలిన నాయకులు

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు బుధవారం మండలంలోని రామాపురం గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. యాత్రకు మంచి స్పందన లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రెండు ప్రభుతాల్వల పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న, మారిశెట్టి నర్సింహరావు, లింగయ్య, మదార్, అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడికి తరలండి

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేసగాని భద్రయ్య అన్నారు. యువత హక్కుల సాధనకై పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు యువత ఉద్యమించాలన్నారు. పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు మొబైల్స్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉన్నందున అధిగమించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం అందించాలన్నారు. ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ జగన్నాథం, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, మిరాజుద్దీన్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

రేవూరు రైతులకు న్యాయం చేస్తాం

– జిల్లా మైనింగ్ అధికారి విష్ణురాజు

మేళ్ళచెరువు నవంబర్ 02 ప్రభాతవార్త మండలంలోని రేవూరు గ్రామ పరిధిలోగల జువారీ సిమెంట్ భూములను, రైతుల భూములను, హద్దులను బుధవారం జిల్లా మైనింగ్ అధికారి విష్ణురాజు, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ అధికారి విష్ణురాజు మాట్లాడుతూ రేవూరు రైతుల భూములు రెవిన్యూ రికార్డులు ఆన్‌లైన్‌లలో జువారీ పరిశ్రమ పేరుతో తమ భూములు ఉన్నట్లుగా చూపిస్తుందని, రైతులు లిఖితపూర్వకమైన ఫిర్యాదులు చేయగాపరిశీలించేందుకు రైతులకు న్యాయం చేసేందుకు ఇక్కడకు వచ్చామని తెలిపారు. పరిశ్రమ అధికారులతో విష్ణురాజు మాట్లాడుతూ పరిశ్రమ భూముల డాక్యుమెంట్లను, భూముల వివరాలను మూడు రోజుల్లో తమకు చూపించాలని కోరారు. తదుపరి రైతులతో మాట్లాడుతూ పరిశ్రమవారి భూముల డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత తప్పనిసరిగా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మైనింగ్, రెవిన్యూ, జువారీ పరిశ్రమ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

చిట్యాల రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలో బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, కార్యకర్తలు, ప్రచార రథంపై టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం దాడి చేసి గాయపర్చడాన్ని నిరసిస్తూ మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రచార రథాలపై దాడులకు పాల్పడిన వారిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెరాస నాయకులు ఎన్ని దాడులు చేసినా మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఎస్సీ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, బిజెపి యూత్ నాయకులు కొయ్యడి సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఈదుల పవన్, చింతకాయల రాములు, బిజెపి నాయకులు ఉయ్యాల లింగస్వామి, కురపటి యాదగిరి, గుర్రం రుద్ర, రూపని ఓంకార్, పాలకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ప్రసంగించిన యువకుడికి ఎమ్మెల్యేచే సన్మానం

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 2ః

అజాద్‌కా అమృత్ మహోత్సవం(75 సంవత్సరాలు)లో భాగంగా అక్టోబర్ 31వ తేదీన పార్లమెంట్‌లో ప్రసంగించిన మాలియాకు చెందిన ఎన్.విష్ణును హాలియాలోని హాలియా పబ్లిక్ పాఠశాలలో బుధవారం ఎమ్మెల్యే నోముల భగత్‌చే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నెహ్రు యువ కేంద్రం సంఘటన్ నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో 28 రాష్ట్రాలు పాల్గొనగా అందులో 8 రాష్ట్రాలు నుంచి 8 మందిని ఎంపిక చేశారని, ఇందులో తెలంగాణ రాష్ట్ర తరుపున హాలియాకు చెందిన విష్ణు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు, పాఠశాల డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్‌గుప్తా, జగతి, పాఠశాల ప్రిన్సిపాల్ గోపినాయర్, ప్రియా, అకాంక్ష పాఠశాల డైరెక్టర్ శ్రీనుబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్.రవీందర్, పీఈటీ యడవల్లి రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిమందిరం 17వ వార్షికోత్సవం

– పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 2ః

హాలియా మున్సిపాలిటీలోని శ్రీషిరిడి సాయిమందిరం 17వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అలయంలో తెల్లవారుజామునుంచే స్వామివారికి కాగడహారతి ఇచ్చి 108 కలశాలతో అభిషేకాలను నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా పాలక మండలి ఎమ్మెల్యే భగత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో సాయినాధునికి శోభయాత్ర, పల్లకిసేవ కార్యక్రమాలను కోలాటాలు, నృత్యాల నడుమ అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, అలయ అధ్యక్షులు తేలపోలు శేఖర్, జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, మిట్టపల్లి వాసులు, వీరమళ్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, చీదళ్ల లింగయ్య, సముద్రాల దామోదర్, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, నాగరాజు, రేపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో వ్యాపార లైసెన్స్‌లు తీసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 2ః

హాలియా మున్సిపాలిటీలో వ్యాపారం చేయుచున్న వారు వ్యాపారమునకు సంబంధించిన వృత్తి వ్యాపార లైసెన్స్‌లను తీసుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపార లైసెన్స్‌లు తీసుకొని పక్షంలో సెక్షన్ 264 తెలంగాణ పురపాలక సంఘాల చట్ట 2019 ప్రకారం షాపులను, వ్యాపార సముదాయాలను సీజ్ చేయడమే కాకుండా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దాడిని ఖండిస్తూ నిరసన

చిట్యాల రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలోని పలివెలలో బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ దాడికి నిరసనగా బుధవారం చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ చిత్రపటాన్ని దహనం చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామీణ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, పట్టణ ప్రధాన కార్యదర్శిం గంజి గోవర్ధన్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, నియోజకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ జిట్టా కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు పాల రవివర్మ, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సలీం, సీనియర్ నాయకులు సుంచూ శ్రీను, విష్ణు, సతీష్‌లు పాల్గొన్నారు.

అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

చిట్యాల, నవంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలోని భువనగిరి రోడ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన భూమి, నీరు వంటి వసతులు లేకపోవడం వల్ల రైతులందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. తప్పకుండా అదనంగా మార్కెట్ యార్డు ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహ, సత్తిరెడ్డి త

సైబర్ నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలి ఎస్సై ముత్తయ్య

నాగారం నవంబర్ 2

సైబర్ మోసాల పట్ల నేటి యువత జాగ్రత్తగ ఉండాలని నాగారం ఎస్సై ముత్తయ్య అన్నారు. బుధవారం నాగారం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని విద్యార్థి విద్యార్థులు మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అపరిచితులు పంపించే లింకులను అనుసరించవద్దని. సోషల్ మీడియా ద్వారా వచ్చే ఏదైనా బహుమతి వచ్చింది అని. లక్కీ డ్రా లు వచ్చినవని అనే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థి విద్యార్థులు ఆపద సమయంలో పోలీస్ శాఖ వారిని సంప్రదించాలని. వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలాస వెంకన్న. కానిస్టేబుల్స్ అప్పర్. ఎల్లయ్య గౌడ్. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

భౌతిక దాడులకు పాల్పడటం టిఆర్ఎస్‌కు సిగ్గుచేటు

బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి సురేష్

దేవరకొండ నవంబర్ 02 ప్రభాతవార్త తెలంగాణలో బిజెపిని రాజకీయంగా ఎదుర్కోలేకే టిఆర్ఎస్ దాడులకు పాల్పడుతుందని బిజెపి పార్టీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి సురేష్ అన్నారు, బుధవారం బిజెపి దేవరకొండ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజల్లో బిజెపికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, అది చూసి ఓర్వలేకే టిఆర్ఎస్ సర్కార్ బిజెపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతుందన్నారు, మంగళవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కాన్వాయ్ పై బిజెపి నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడి అందుకు నిదర్శనమన్నారు, మునుగోడు మండల పరిధిలో ఈటెల రాజేందర్ భార్య జమున సొంత గ్రామమైన పలివెలకు ఈటల రాజేందర్ వెళ్తే ఆ గ్రామ ఓటర్లంతా బిజెపికి మద్దతు ప్రకటించడంతో ఓర్వలేక అదే గ్రామ టిఆర్ఎస్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన అనుచరులతో ఈటల రాజేందర్ కాన్వాయ్ పై దాడి చేయడమే కాకుండా బిజెపి నాయకులు, కార్యకర్తలపై దాడి చేసి గాయపరచడం ప్రజాస్వామానికి తీరని మచ్చ అన్నారు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కాన్వాయ్ పై రాళ్లు, కర్రలతో దాడి చేసి రాష్ట్రంలో గుండాల రాజ్యం నడుస్తోందని కేసీఆర్ మరోసారి రుజువు చేశారని విమర్శించారు, పోలీసులు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోవడం చూస్తే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని సందేహం కలుగుతుంది అన్నారు, చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు టిఆర్ఎస్ సర్కార్కు తొత్తులుగా మారారని ధ్వజమెత్తారు, ఒక శాసన సభ్యునికే ఈ రాష్ట్రంలో రక్షణ లేదంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు, చట్టం మీద నమ్మకంతోని తమ కార్యకర్తలు సంయమనంతో వ్యవహరిస్తున్నారని, లేకుంటే టిఆర్ఎస్ దాడులకు ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు, కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వ మేనని ఆయన అన్నారు, మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుపు ఖాయమైందని ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందని ఆయన అన్నారు, ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సహదేవులు, వస్కుల సుధాకర్, చిలక రాజు శ్రీను, గంజి హరి, అప్పం అజయ్, జింకల రవి, తదితరులు పాల్గొన్నారు,

నింగికెగిసిన విద్యా కుసుమం...

– ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధులు సంతాపం

చింతపల్లి నవంబర్ 02 ప్రభాతవార్త

చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గణితం బోధించే ఉపాధ్యాయురాలు టి.విద్యారాణి మంగళవారం అనారోగ్య కారణాలతో మృతి చెందింది. గత 20 సంవత్సరాలుగా విదా ర్యర్థులకు సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొంది నేడు ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ లేకపోవడం బాధాకరమని పాఠశాల ప్రధానోపాధా యులు కూరెళ్ల శ్రీనివాస్, అధ్యాపక బృందం, పాఠశాల విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో విద్యార్థులతో కలసి మెలిసి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించిన ఘనత విద్యారాణిదన్నారు. ఉపాధా యులు,ఉపాధ్యాయ సంఘాలతో కలివిడిగా ఉంటూ అందరి మన్ననలు పొందిన విదా ర్యరాణి నేడు ఉపాధ్యాయుల నడుమ లేకపోవడం బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బ ంది, పిఆర్‌టియు, యుటిఎఫ్ సంఘాలు విద్యారాణికి సానుభూతి ప్రకటించారు. ఈ కార ్యక్రమంలో పిఆర్‌టియు సంఘం అధ్యక్షులు వోలె సుదీర్‌కుమార్, కిరణ్, ఎండి.అన్వర్, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఆడపాల వాణి, చింతపల్లిహెచ్ఎం శ్రీనివాస్, గడియగౌరారం హెచ్ఎం జంగయ్య, తీదేడు హెచ్ఎం వై.యామిని, మోడల్ పాఠశాల హెచ్ఎం రైసున్నీసాబేగం, పలువురు ఉపాధ్యాయులు తదితరులు నివాళులర్పించారు.

మండల ఉపాధా యులు, పలువురు రాజకీయ నాయకులు సంతాపం ..

మాల్ వెంకటేశ్వరనగర్‌లో పని చేస్తున్న విద్యారాణి అనారోగ్యంతో చనిపోవడం బాదాకరమని, ఉపాధ్యాయ వృత్తికి తీరనిలోటని జిల్లా మైనార్టీ శిశుసంక్షేమశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, చింతపల్లి ఎంపిపి కొండూరుభవాని పవన్‌కుమార్, వైస్ ఎంపిపి యాచారపు యాదగిరిగౌడ్, మండల విదా ్యశాఖాదికారి గురవారావు, తహసిల్దార్ విశాలాక్షి , ఎంపిడివో శేషు, అధికారులు వారికి సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.

మునుగోడులో కూసుకుంట్లదే విజయ బావుటా

– దేవేందర్‌నాయక్

చింతపల్లి నవంబర్ 02 ప్రభాతవార్త

నేడు జరగబోయే మునుగోడు ఉప ఎన్నికలలో మునుగోడు గడ్డపై కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించి విజయ బావుటా ఎగురవేయడం ఖాయమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, దేవరకొండ మాజీ మున్సిపల్‌చైర్మన్ దేవేందర్‌నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని మాల్ విటినగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మునుగోడు ఉప ఎన్నికలు అహంకానికి, అభివృద్ధికి మధ్య జరిగిన ఎన్నికలే ఈ మునుగోడు ఉప ఎన్నికలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పలు అభివృద్ధి సంక్షేమ ఫలాలే మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయానికి సోపానాలు కానున ్నయన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టి ్టన రాజగోపాల్‌రెడ్డికి ప్రజలుతగిన మూల్యం చెల్లిస్తారన్నారు. 5 సంవత్సరాలు సేవ చేయాలని అసెంబ్లీకి పంపిస్తే రూ18 వేల కోట్లకు ఢిల్లీలో అమ్ముడుపోయారన్నారు. ప్రజాస్వామా ్యన్ని ఖూనీ చేసి డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభ పెట్టి కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రజలు క్షమించే పరిస్థితిలో లేరన్నారు. మునుగోడు ప్రాంత ప్రజల సమస్యలు లేని రాజగోపాల్‌రెడ్డికి ఉప ఎన్నికలు చెంప పెట్టుకానున ్నయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేసే అభివృద్ధి ఓర్వలేక అసెంబ్లీలో సమస్యలపై మాట్లాడలేని రాజగోపాల్‌రెడ్డిని ఏ విధంగా ఆహ్వానిస్తారని వ్యాఖ్యానించారు. మునుగోడులోరాజ గోపాల్‌రెడ్డి ఆటలు ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ఓటు వేసిన ప్రాంత ప్రజలు తిరిగి రాజగోపాలరెడ్డిని మునుగోడులో పాతర వేయడం ఖాయమన్నారు. ఎక్కడ ఓడిపోతామని భయ

ంతో టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయడం సిగ్గు చేటనా ్నరు. ప్రజాసా ్వమ్యాన్ని కాలరాసే వ్యక్తికి ప్రజలు తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు.

రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 2 ప్రభాతవార్త

దేశ సమైక్యత కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర తెలంగాణలో కొనసాగుతుంది, ఈ సందర్భంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రాహుల్ గాంధీతో కలిసి పాల్గొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రాజెక్టులు, పోడు భూముల సమస్యలు ,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సమస్యలను పరిష్కరించాలని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లినట్లు బుధవారం ఆయన తెలిపారు, అలాగే మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ చేస్తున్న ప్రజా కార్యక్రమాల గురించి చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు, ఆయన వెంట పాదయాత్రలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

ర్ట్రాష మహాసభలు జయప్రదం చేయండి

నల్లగొండ అర్బన్ నవంబర్2 (ప్రభాతవార్త)

నవంబర్ 20,21 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభల ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవనం లో యూనియన్ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల తర్వాత అతిపెద్ద కేంద్రంగా నల్లగొండ జిల్లాలో పవర్లూమ్ రంగం విస్తరించిందని అన్నారు .కార్మికుల సంక్షేమం కోసం సంస్థ పరిరక్షణ కోసం ప్రభుత్వము నుండి రావలసిన సౌకర్యాల కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. హ్యాండ్లూమ్ బోర్డు ఎత్తివేసి చేనేత రంగంపై జిఎస్టి విధించి కార్మికులను జీవించలేని స్థితికి తీసుకొచ్చిందని అన్నారు రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండెం రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ద్వారా ఎండి గౌస్ మియా సేవలు

ఆనందంగా, ఆరోగ్యంగా ఉందన్న ఎండి గౌస్

రాజాపేట, నవంబర్ 2 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చక్కటి విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం సంఘ సేవలు పాల్గొని తన వంతు బాధ్యతగా పేదలకు సాయం అందించేందుకు లయన్స్ క్లబ్ లో చేరిన ఎండి గౌస్ మియా సంవత్సరం కాలం పాటు ఉచిత అల్పాహారం అందించే కార్యక్రమంలో, ఇతర సేవలలో భాగస్వామ్యమై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎంతో తృప్తిగా ఉందని ఆనందంగా ఆరోగ్యంగా ఉందని తెలిపారు .లైన్స్ క్లబ్ ఆఫ్ జాయింట్ లైన్స్ క్లబ్ ఆఫ్ రైడ్ సంయుక్త ఆధ్వర్యంలో సంవత్సర కాలం పాటు నిరంతరంగా నాగారం వద్ద ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ముగింపు సందర్భంగా నాగారం పట్టణ చైర్మన్ చంద్రారెడ్డి పాల్గొని రెండు క్లబ్బుల పాలకవర్గం, అధ్యక్షులు జి.రఘు ప్రసాద్, బి చంద్రశేఖర్ లను, సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మరో సంవత్సర కాలం పాటు ఈ బృహత్తర కార్యక్రమాన్ని కొనసాగించాలని అందుకు అవసరమైన నిధులను తాను అందజేయనున్నట్లు చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆశించారు. ఉచిత అల్పాహారం తో పాటు ఉచిత భోజనం వేసవిలో మజ్జిగ పంపిణీ నోటు పుస్తకాల పంపిణీ మాదాపూర్ ఉన్నత పాఠశాలలో శానిటైజర్, మాస్కులు అందించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు తెలిపారు. ఇట్టి ఆర్థిక వనరులు లైన్స్ క్లబ్ సభ్యులే భరించి నట్లు వివరించారు. దాతలు ముందుకు వస్తే మరిన్ని సేవా, సహకారాలు అందించనున్నట్లు అధ్యక్షులు రఘు ప్రసాద్, చంద్రశేఖర్లు చెప్పారు .లయన్స్ క్లబ్ సేవల ద్వారా ప్రేరణ పంది సభ్యునిగా కొనసాగుతున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎండి గౌస్ మియా అభినందనీయులని కొనియాడారు. లయన్స్ క్లబ్ లో కోశాధికారిగా నియమితులై చక్కటి బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు వారు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత శేష జీవితం కుటుంబ సభ్యులతో గడుపుతూ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో తన అభిప్రాయాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ లో చేరి గొప్ప సేవా కార్యక్రమాలను చేస్తున్న ఎండి గౌస్ మియాను యాదగిరిగుట్ట సీనియర్ జర్నలిస్టు, రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు మహేందర్ రెడ్డి, అనేకమంది విద్యార్థులు పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు ఎండి గౌస్ మియా ను ప్రత్యేకంగా అభినందించారు.

రాజపేట సెక్టర్ అంగన్వాడీ టీచర్ల విరాళం అందజేత

రాజాపేట, నవంబర్ 2 ప్రభాతవార్త

ఈ నెల 20 21వ తేదీల్లో బువనగిరిలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా రాజాపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లు తమ వంతుగా విరాళాన్ని జిల్లా గౌరవ అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డికి అందజేశారు. బుధవారం రాజపేటలో విరాళాలు స్వీకరించిన సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పరిష్కారానికి పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రేపాక భాగ్యలక్ష్మి, మేకల పద్మ, శోభారాణి, భారతి, చంద్రకళ, శాంత, ప్రభావతి, దేవిక, మంజుల ,అరుణ తదితరులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: అదనపు కలెక్టర్ దీపక్ తివారి

యాదగిరిగుట్ట ,నవంబర్ 2 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం నాడు యాదగిరిగుట్ట మండలం లోని మల్లాపురం గ్రామం ప్రాథ్రమిక పాఠశాలను ఆయన సందర్శించి దాదాపు గంటన్నర సేపు విద్యారులతో గడిపారు. టీచ్ ఫర్ ఛేంజ్ విధానాన్ని, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను, ఉపాధ్యాయులు రూపొందించిన పాఠ్య ప్రణాళికలు, పీరియడ్ ప్రణాళికలను పరిశీలించారు. 4 వ, 5 వ తరగతి విద్యార్థులు ఇంగ్లీషులో సాధించిన ప్రగతిని వ్రాయించి, చదివించి తెలుసుకున్నారు. తెలుగు, గణితంలో బేసిక్ స్కిల్స్ పరిశీలించారు. విద్యార్థులలో అభివృద్ధి వుందని, ఇంకా ఇంప్రూవ్ చేయాలని, తెలుగులో పిల్లల అభ్యసన స్థాయి తక్కువగా వుందని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మాతృ భాషా బోధనలో అలసత్వం ఉండరాదని, 80 శాతం కనీస సామర్థ్యాలు తప్పనిసరి సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి జె.కృష్ణ, ప్రధానోపాధ్యాయులు కె.కమలాకర్, ఉపాధ్యాయులు జె.సారికాదేవి, యు వెంకట్, లావణ్య, లత, రాములు పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

రాజాపేట ,నవంబర్ 2 ప్రభాతవార్త

బస్సుల కోసం పుట్టగూడెం కొండేర్ చెరువు గ్రామాలకు చెందిన విద్యార్థులు రాజాపేట లో బుధవారం సాయంత్రం మహాత్మా గాంధీ కూడలి వద్ద రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి సుమారు రెండు గంటల పాటు నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. వీరికి పిల్లల తల్లిదండ్రులు, పలువురు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. పాఠశాల ముగిసిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్లేందుకు గతంలో కొనసాగుతున్న బస్సులను రద్దు చేశారని యాదగిరిగుట్ట డిపో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.

యాదాద్రి ప్రధాన అర్చకులు ఇకనుండి డా॥ నల్లంతీఘళ్ లక్ష్మీ నరసింహా చార్యులు

యాదగిరిగుట్ట, నవంబర్ 2 ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదాద్రి దేవాలయం ప్రధాన అర్చకులకు ప్రాగ్ జ్యోతిష విశ్వ విద్యా పీఠం అస్సాం వారు బుధవారం డాక్టరేట్ ఇచ్చి సత్కరించా రు. వారి విద్య, శాస్త్రాన్ని, పాండిత్యాన్ని గుర్తించిన అస్సాం యూనివర్సిటీ విద్యార్థి సత్కారాలలో భాగంగా ప్రధాన అర్చకులకు గౌరవ డాక్టరేట్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ ఫౌండర్ మరియు చైర్మన్ 'శిమబ్రత డెయ్' డా॥ మహేష్ చంద్ర భరద్వాజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ని అందుకున్నారు.

శ్రీనిధి ఇంటర్నేషనల్ ఫుట్బాల్ క్లబ్ కు ఎంపికైన కోకు యశ్వంత్

నల్లగొండ అర్బన్ నవంబర్2 (ప్రభాతవార్త)

నల్గొండ పట్టణం చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన కోకు యశ్వంత్ హైదరాబాద్ లోని శ్రీనిధి ఇంటర్నేషనల్ ఫుట్బాల్ క్లబ్ కు డే బోర్డర్ గా ఎంపికయ్యాడని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. నల్గొండ పట్టణం పానగల్లు ప్రాంతానికి చెందిన కోకు యశ్వంత్ గత 2 సంవత్సరాలుగా చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కోచ్ మద్ది కరుణాకర్ సారధ్యంలో నిరంతరం క్రమశిక్షణ, పట్టుదలతో, శిక్షణ పొందుతూ ఇటీవల శ్రీనిధి ఇంటర్నేషనల్ ఫుట్బాల్ క్లబ్ సెలక్షన్లలో ఫుట్బాల్ క్రీడల్లో మంచి ప్రావీణ్యతను చూయించడం ద్వారా ఇంటర్నేషనల్ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన జాతీయస్థాయి, అంతర్జాతీయ ఫుట్బాల్ కోచ్ ల దృష్టిని ఆకర్షించడం ద్వారా ఎంపికైనాడని తెలిపారు. యశ్వంత్ తల్లిదండ్రులు కోకు నగేష్ సరస్వతి లు తండ్రి పెయింటర్‌గా జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు.

ఉపాధి పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో వెంకటాచారి

మోతె, నవంబర్ 02:

ఉపాధి పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలినీ మోతె ఎంపీడీవో వెంకటాచారి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పిస్తున్న పనిదినాలను సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా స్థిర పడాలి గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతానికి వలసలు పోకుండా చేయడమే ఈ పథకం ఉద్దేశం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెట్టు అలివేలు నారాయణరెడ్డి, గ్రామ కార్యదర్శి కే కల్పన, టి.ఏ మధు, ఫీల్డ్ అసిస్టెంట్ దొసపాటి లక్ష్మయ్య, గ్రామ ప్రజల తదితరులు ఉన్నారు.

కెసిఆర్ దిస్టీ బొమ్మ దగ్ధం

నల్లగొండ అర్బన్ నవంబరు 2(ప్రభాతవార్త) మునుగోడు ఉప ఎన్నిక చివరి రోజు పలివెల గ్రామంలో హుజురాబాద్ శాసనసబ్యులు ఈటెల రాజేందర్ మీద టిఆర్ఎస్ గుండాల ఎలక్షన్లో ఓటమి భయంతో ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి కార్యకర్తలపై రాళ్లతో కర్రలతో దాడి చేయడానికి ఖండిస్తూ నిరసనగా బుధవారం నల్గొండ పట్టణంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కేసీఆర్ యొక్క దిష్టిబొమ్మ దహనం చెసారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షుడు విరెల్లి చంద్రశేఖర్ , నిమ్మల రాజశేఖర్ రెడ్డి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, యాదగిరి చారి, కాశమ్మ, నీరజ, పోతేపాకలింగస్వామి, కనకయ్య, అనిల్, అయితరాజు సిద్ధూ,గాలి శ్రీనివాస్, దుర్గా, సాయిరాం, యూసఫ్ , జిల్లా మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంఘమిత్ర సబ్యులకు ఉచితంగా పోస్టల్ భీమా...

సుమారుగా 40 మందికి పైగా భీమా..

సేవాసమితి ఫౌండర్,చైర్మన్ బొట్ల సంపత్ వెల్లడి..

ఆలేరు టౌన్. ప్రభాతవార్త: నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ భీమా తప్పనిసరి అవసరమని సంఘమిత్ర సేవాసమితి ఫౌండర్,చైర్మన్ బొట్ల సంపత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పోస్టల్ భీమా పాలసీని సంఘమిత్ర సబ్యులకు బుధవారం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు కేంద్రంగా సంఘమిత్ర సేవాసమితి స్వచ్ఛంద సంస్థ గత ఐదు సంవత్సరాలుగా ప్రారంభించిన నాటి నుండి అనేక సేవా కార్యక్రమాల నిర్వహణ లో యాదాద్రి బువనగిరి జిల్లాలో ముందుందని చెప్పారు. పేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా మహమ్మారికి విలవల లాడిన ఆలేరు నియోజకవర్గం లోని పేదలకు రెండు మాసాల మేరకు నిత్యావసర వస్తువులను సంఘమిత్ర తరపున అందజేసామని చెప్పారు.అదేవిధంగా పేద మహిళల ఆర్థిక భరోసా కల్పించడానికి సుమారు 50 మంది మహిళలకు అధునాతన కుట్టుమిషన్లు ఉచితంగా అందజేసామని తెలియజేశారు.అంతేకాకుండా పేద కుటుంబాల విద్యార్థులకు విద్యాభ్యాసానికి ఆర్థికసహాయం కూడా అందజేసినట్లు చెప్పారు.సేవలో సంఘమిత్ర ముందుంటుందని చెప్పారు.ఈ సందర్భంగా కార్యక్రమం కవర్ చేయడానికి వచ్చిన పలువురు జర్నలిస్టు లకు కూడా భీమా చేయించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎగ్గిడి బాలరాజు,ఇక్కిరి శ్రీను, కంతుల శంకర్,ఎగ్గిడి శ్రీను,బింగి భాను,మల్రెడ్డి నరసింహా రెడ్డి, కామిటికారి క్రిష్ణ,పంపరి లక్ష్మినారాయణ, వడ్డెమాన్ కిషన్,మార్ల సాయికుమార్, తదితరులు ఉన్నారు.

ఆలేరు నియోజకవర్గం లో బస్సు సమస్యలను పరిష్కరించాలి. ఎస్ఎస్ఐ

ఆలేరు టౌన్, ప్రభాతవార్త

ఆలేరు మండల కేంద్రానికి, నియోజకవర్గంలో ఉన్న గ్రామాలకు బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. బుధవారం న స్థానిక ఎస్ ఆర్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప